మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 20.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 225 ‖ వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-04. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 7-27 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 3-09 వరకు. వర్జ్యం: పగలు 3-00 నుంచి సాయంత్రం 4-38 వరకు. రాహుకాలం: ఉదయం 9-38 నుంచి ఉదయం 11-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-50 నుంచి ఉదయం 7-35 వరకు. అమృతకాలం: రాత్రి 12-43 నుంచి రాత్రి 2-20 వరకు.



## మన హక్కులు కృష్ణార్పణం

పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీలాంటి ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కమిటీ అనుమతి లేదని కొండీలుపెట్టి ఆపే ప్రయత్నం చేస్తే పురోగతి దెబ్బతిని రేపు మన మెడకు మనమే ఉరితాడు వేసుకున్నట్టైతది. పర్యవసానాలపై రాష్ట్రప్రభుత్వం దృష్టిపెట్టిందా? ప్రాజెక్టులు పోతున్నయని పత్రికలన్నీ పతాక శీర్షికల్లో రాస్తున్నయ్. కరెంటు పోతదని వార్తలు వస్తుంటే కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా అనిపిస్తలేదు.

తెలంగాణ ఏర్పాటు సమయంలోనే లోయర్ సీలేరు ప్రాజెక్టును ఆంధ్రాకు అప్పగించి బీజేపీ, కాంగ్రెస్ తెలంగాణకు ద్రోహం చేశాయి. 250 రోజులు విద్యుత్తు ఉత్పత్తి చేసుకునే అవకాశాన్ని తెలంగాణకు రాకుండా రెండు జాతీయ పార్టీలు తీవ్ర అన్యాయం చేశాయి. ఇప్పుడు మళ్లీ అన్యాయం చేస్తున్నయి. చౌకగా లభించే హైడల్ పవర్‌ను చేజేతులా కేంద్రం చేతిలో పెడుతున్నయి.


- మాజీ మంత్రి హరీశ్‌రావు

# తెలంగాణపై జల ఖడ్గం

## కేఆర్ఎంబీ పరిధిలోకి మన కృష్ణా ప్రాజెక్టులు

## బేషరతుగా అంగీకరించిన రేవంత్ ప్రభుత్వం

## కాంగ్రెస్, బీజేపీ నయవంచన



పాలమూరుకు అర్జంటుగా సాగునీరు కావాలంటే క్షణాల్లో శ్రీశైలం నుంచి ఎత్తిపోసుకునేవాళ్లం. నల్లగొండకు తాగునీరు కావాలంటే సాగర్ ఎడమకాల్వ గేట్లెత్తేవాళ్లం. అంతెందుకు, అర్ధరాత్రి అవసరమైతే.. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్తుకేంద్రంలో అవసరానికి అనుగుణంగా కరెంటు ఉత్పత్తి చేసుకునేవాళ్లం. ఇదంతా గతం! ఇప్పుడిదంతా ఖతం!


పాలమూరులో ఎకరం తడవాలన్నా.. నల్లగొండకు గుక్కెడు నీళ్లు కావాలన్నా.. కరెంటు ఉత్పత్తి చేసుకోవాలన్నా.. కృష్ణా బోర్డు అంగీకరించాల్సిందే! కేంద్రం కనికరించాల్సిందే!!

తెలంగాణ ప్రయోజనాలను రక్షించే విషయంలో, ప్రాజెక్టులను కాపాడే విషయంలో కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లుగా చైనాగోడలా దృఢంగా నిలబడింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీరాగానే శ్రీశైలం, సాగర్ చేజారినయ్. రేవంత్ సర్కారు తన వ్యూహరాహిత్యంతో ప్రాజెక్టులపై పెత్తనాన్ని కేంద్రానికి ధారాదత్తం చేసింది.

- జాతీయ ప్రాజెక్టులు తెస్తమని ఢిల్లీకి పోయి ఉన్న ప్రాజెక్టులు ఊడగొడుతున్న కాంగ్రెస్
- రేపు మనం పవర్ అడుక్కునే పరిస్థితి వస్తది
- గ్రిడ్ కుప్పకూలుతది.. దీనికి బాధ్యులెవరు?
- నాడు సీలేరు పోగొట్టింది కాంగ్రెస్, బీజేపీలే
- నేడు కృష్ణా ప్రాజెక్టులు గుంజుకుంటున్నదీ వారే!
- అప్పుడు బీజేపీ బిల్లు పెట్టింది.. కాంగ్రెస్ మద్దతిచ్చింది
- ఇప్పుడు బీజేపీ ఒత్తిడి తెచ్చింది.. కాంగ్రెస్ ఒప్పుకున్నది
- కాంగ్రెస్, బీజేపీ ఒక జట్టు.. కేంద్రం చేతిలో మన జుట్టు
- రేవంత్ సర్కారు చర్య రాష్ట్రానికి ఆత్మహత్యా సదృశం
- నీటి వాటాకు గండం.. కొత్త ప్రాజెక్టులకు శరాఘాతం
- తెలంగాణ కోసం కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే
- ఇకనైనా మేల్కొనండి.. ప్రజల హక్కులు కాపాడండి
- రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హితవు

## కేంద్రానికి ధారాదత్తం

- కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చేతికి శ్రీశైలం, నాగార్జునసాగర్
- 15 అవుట్‌లెట్లతో ప్రాజెక్టులు పణం.. కేంద్రానికి సమర్పణం
- అప్పగింతకు తెలంగాణ సమ్మతి.. జల్‌శక్తి శాఖ మినిట్స్‌లో వెల్లడి
- రాష్ట్ర హక్కులకు విఘాతం.. ఈఎన్‌సీ పోవాలన్నా అనుమతి తప్పనిసరి
- తొమ్మిదిన్నరేండ్లు కంటికి రెప్పలా కాపాడుకున్న కేసీఆర్ సర్కారు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 40 రోజుల్లోనే 'చే'జారిన ప్రాజెక్టులు



Minutes of the Meeting held on 17.01.2024 to review the sit[...]
Nagarjuna Sagar Dam

A meeting chaired by the Secretary (WR, RD & GR), Ministry of Jal[...] on 17.01.2024 at 9:30 A.M at Shram Shakti Bhawan, New Delhi to review [...] to Nagarjuna Sagar Dam. The list of the participants attended the meet[...]

On the onset, Secretary (WR, RD & GR) welcomed all the officers [...] of Andhra Pradesh and Telangana, Central Water Commission (CWC), [...] Management Board (KRMB), Central Reserve Police Force (CRPF) and Do[...] present in the meeting. She highlighted the issues that are to be de[...] requested to find a way forward to resolve them amicably. Thereafter, [...] invited to present the issues for discussion.

Chairman (KRMB) made the presentation on the following agenda points:

1. Present situation on the Nagarjuna Sagar Dam between States of [...] Pradesh.
2. Handing over of 15 prioritized outlets to KRMB by the States of [...] Pradesh.
3. Budget and present Financial position of KRMB.

After the presentation, the Secretary (DoWR, RD & GR) invited the of[...] Telangana & Andhra Pradesh for their views.

1. Government of Telangana: The Secretary, Irrigation, GoTS stated [...] 28.12.2023 on Nagarjuna Sagar Dam may be maintained so that the[...] discussed and decided. He further highlighted the various issu[...] water between Andhra Pradesh and Telangana and stated that Telan[...] demanding water sharing in an equal (50:50) ratio. He further add[...] issues may be brought before the Apex Council.
2. Government of Andhra Pradesh: The Principal Secretary, Government [...] underlined the issues being faced by the Government of Andhra Pr[...] the rightful share of the water. He also highlighted the issue o[...] Government of Telangana for power generation thereby depleti[...] Reservoir. He also explained and narrated how the State of A.P. [...] water release order from KRMB, remained at the mercy of officia[...] Telangana to get the rightful share of water released from rig[...] Sagar Dam which falls in their side. He also stated that Governme[...] abiding by the decisions taken in the meeting Chaired by th[...] Government of India & Secretary (WR, RD & GR) & stopped the rele[...] Nagarjuna Sagar Dam immediately.

ఈ నెల 17న జరిగిన మీటింగ్‌కు సంబంధించి నాగార్జున సాగర్‌పై నియమ నిబంధనలతో జల్‌శక్తి శాఖ విడుదల చేసిన మినిట్స్

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం, నాగార్జునసాగర్ ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి 15 ఔట్‌లెట్లను నెలలోగా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించేందుకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు అంగీకరించాయి. ఈ మేరకు ఇటీవల నిర్వహించిన సమావేశ మినట్స్‌లో కేంద్ర జల్‌శక్తిశాఖ చాలా స్పష్టంగా పేర్కొన్నది. మినిట్స్‌ను ఇరు రాష్ట్రాలకు శుక్రవారం విడుదల చేసింది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అధికారులతో కేంద్ర జల్‌శక్తిశాఖ సెక్రటరీ దేబశ్రీ ముఖర్జీ ఢిల్లీలో ఇటీవల ప్రత్యేక సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన మినిట్స్‌ను తాజాగా విడుదల చేసింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్‌లతోపాటు, వాటికి సంబంధించి 15 ఔట్‌లెట్లను అప్పగించేందుకు ఇరు రాష్ట్రాలు అంగీకరించాయని జల్‌శక్తి › 2వ పేజీలో



# బాల రాముడి చిద్విలాసం

- మంత్రముగ్ధుల్ని చేస్తున్న అయోధ్యరామయ్య
- తొలిసారి బయటకు వచ్చిన రామ్‌లల్లా ఫొటోలు
- బంగారు విల్లంబుతో నల్లరాతి విగ్రహం
- 22న ప్రాణప్రతిష్ఠకు ఏర్పాట్లు ముమ్మరం

అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ముందే గర్భగుడిలో విరాజితుడైన బాలరాముడి విగ్రహ ఫొటోలు బయటకు వచ్చాయి. మైసూరు శిల్పి అరుణ్ యోగిరాజ్ రూపొందించిన 51 అంగుళాల పొడవైన కృష్ణశిలా విగ్రహం అందరినీ మంత్రముగ్ధుల్ని చేస్తున్నది. ఐదేండ్ల బాలుడు మందస్మిత వదనంతో ఉన్నట్టుగా రూపొందించిన ఈ విగ్రహానికి బంగారు ధనుస్సును, బాణాన్ని అమర్చనున్నారు. ఈ నెల 22న ప్రాణప్రతిష్ఠ జరుగనుండగా, ఆ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. మరోవైపు అయోధ్య మహోత్సవానికి రావాలంటూ ప్రముఖులకు ఆహ్వాన లేఖలు పంపుతున్నది. › 7

## అయోధ్యకు రండి

- ప్రాణప్రతిష్ఠకు రావాలని ప్రముఖులకు ఆహ్వానం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తీర్థక్షేత్ర ట్రస్ట్ లేఖ
- అయోధ్యపై తీర్పునిచ్చిన ధర్మాసనానికీ ఆహ్వానం › 6



## నిలబడి తింటే క్యాన్సర్ ముప్పు

అలా నీళ్లు తాగినా ప్రమాదమే

రేడియోథెరపీపై లక్నో బృందం అధ్యయనంలో ఆసక్తికర విషయాలు › 7

## పరీక్షలకు ముందు పాఠశాల ఎన్నికలా?

- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికకు ఆగమేఘాలపై ఉత్తర్వులు
- ఉపాధ్యాయుల తీవ్ర అభ్యంతరం
- పదోతరగతి విద్యార్థులపై ప్రభావం

› 8

# పాత ఒప్పందాలు కొత్త సంతకాలు

- బీఆర్ఎస్ హయాంలోనే చర్చలు.. పెట్టుబడి ప్రకటనలు
- తాజాగా వారితోనే ఎంవోయూలు కుదుర్చుకొన్న సీఎం
- అదానీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్న రాహుల్‌గాంధీ
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్న రేవంత్
- పదేండ్లుగా అదానీకి బీఆర్ఎస్ నో చాన్స్.. నేడు రెడ్‌కార్పెట్
- కాంగ్రెస్ సర్కారు తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

Invest Telangana

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది. ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డి శ్రమేనని, అధికారం చేపట్టిన నెలన్నర రోజుల్లోనే ఇవన్నీ సాధించారని, ఇదో రికార్డని కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ప్రచారం చేస్తున్నది. అయితే ఈ ప్రచారం మొత్తం డొల్లేనని రాజకీయ, పారిశ్రామిక నిపుణులు విమర్శిస్తున్నారు. ఏ కంపెనీ కూడా కేవలం ఒకటిరెండు రోజుల చర్చలతో వేల కోట్ల పెట్టుబడులను ప్రకటించదని గుర్తు చేస్తున్నారు. వాటి వెనుక నెలల పాటు ప్రభుత్వం, అధికారుల శ్రమ ఉంటుందని చెప్తున్నారు. దఫ దఫాలుగా చర్చలు జరుపుతూ ఫాలోఅప్ చేస్తూ ఉంటేనే కంపెనీలు వస్తాయని అంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అప్పటి › 5వ పేజీలో



శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# అదానీని అడుగుపెట్టనియ్యలే

- కాంగ్రెస్ సర్కారు రెడ్‌కార్పెట్ పరుస్తున్నది
- బీజేపీతో కాంగ్రెస్ పొత్తు బయటపడింది
- నాడు డబుల్ ఇంజిన్ అంటే అదానీ-ప్రధాని అన్న రేవంత్‌రెడ్డే నేడు ఎంవోయూలకు అర్రులు
- హామీలను ఎత్తగొట్టే యత్నంలో కాంగ్రెస్
- అమలు చేసేదాకా విడిచిపెట్టే ప్రసక్తే లేదు
- మెదక్ కంచుకోట.. పార్లమెంట్ సీటు గెలవాలి
- కార్యకర్తలందరినీ కడుపులోపెట్టి చూసుకుంటం
- మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ పాలనలో అదానీ అడుగు రాష్ట్రంలో పడనీయలేదని, అదే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయనకు రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రధాని, అదానీ ఒక్కటేనని విమర్శలు చేసిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఆయనతోనే ఒప్పందాలు కుదుర్చుకొన్నారని, దీని ద్వారా కాంగ్రెస్, బీజేపీల అసలు రంగు బయటపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎత్తగొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, వాటిని అమలు చేసేదాకా కాంగ్రెస్‌ను విడిచిపెట్టేదిలేదని స్పష్టం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాలవారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. రాబోయే › 3వ పేజీలో

# మూసీ అభివృద్ధికి థేమ్స్ ప్లాన్

- లండన్‌లో రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్
- మూసీ అభివృద్ధికి సహకరిస్తామన్న పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం అక్కడి థేమ్స్ నదిని సందర్శించారు. మూసీ నది పునరుజ్జీవం, నది పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఆయన థేమ్స్ నదిని, దాని పరిసర › 5వ పేజీలో




లండన్‌లో ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి థేమ్స్ నది పరిసరాలను పరిశీలిస్తున్న సీఎం రేవంత్

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹70 | 97 | 173 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 119 | 196 |

Conditions Apply.

Issued in the interest of consumers



## ఎస్సీల్లో సమాన వాటాపై ఉన్నతస్థాయి కమిటీ

రాజీవ్‌గౌబా నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో నియామకం

ఈ నెల 23న ఢిల్లీలో కమిటీ తొలి సమావేశం › 6



## వేడుకకు వచ్చి శాశ్వత వీడ్కోలు!

- విస్టెక్స్ వ్యవస్థాపకుడు సంజయ్ షా దుర్మరణం
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈవెంట్‌లో ప్రమాదం
- 20 అడుగుల ఎత్తు నుంచి పడి తీవ్రగాయాలు
- దవాఖానలో చికిత్స పొందుతూ మృతి › 8



## మరో ఆటో డ్రైవర్ ఆత్మహత్య › 6

అప్పు చేసి ఆటోకొన్న రాహుల్

గిరాకీ లేక తీవ్ర మనోవేదన

కుటుంబపోషణ భారమై ఉరి